# శరీరానికి శక్తి...మనస్సుకు శాంతి

**● విశ్వ శక్తితో సాధ్యమే ● ఒత్తిడి లేని జీవితం... ఊహ కాదు నిజం ● వితేజస్ (యూనివర్స్ ఎనర్జీ సెంటర్), డైరెక్టర్ అర్పిత**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి. సైదులు),ఆగస్టు2:** ఈ రోజుల్లో వయసుతో సంబంధం లేకుండా అందరినీ వేధిస్తున్న ఏకైక పెద్ద సమస్య 'స్ట్రెస్' (మానసిక ఒత్తిడి).పిల్లలకు చదువుల భయం, పెద్దలకు ఉద్యోగ-కుటుంబ బాధ్యతల భారాలు...ఇలా ప్రతి ఒక్కరూ ఏదో ఒక ఒత్తిడిలోనే జీవిస్తున్నారు.దీని ఫలితంగానే తలనొప్పి, సరిగ్గా నిద్రపట్టకపోవడం, శారీరక అలసటతో మొదలై...చివరకు కీళ్ల నొప్పులు, పక్షవాతం మొదలైన వంటి తీవ్రమైన సమస్యలకు దారితీస్తోంది. గత 19 ఏళ్లుగా ఈ సమస్యలన్నింటికీ విశ్వ శక్తి సహాయంతో నేను అద్భుతమైన పరిష్కారాలను అందిస్తున్నాను.

**విశ్వ శక్తి అంటే ఏమిటి? మనకు ఎలా సహాయపడుతుంది?:**

మన చుట్టూ అపరిమితమైన శక్తి ఉంది.దాన్నే మనం 'యూనివర్సల్ ఎనర్జీ' అంటాం.మా యొక్క వితేజస్ ద్వారా మిమ్మల్ని ఆ విశ్వ శక్తితో కనెక్ట్ చేస్తాము. మన శరీరం, మనస్సులలో పేరుకుపోయిన నకారాత్మక శక్తిని బయటకు పంపించి,సమృద్ధిగా సానుకూల శక్తిని నింపడమే మా చికిత్స ముఖ్య ఉద్దేశం.



వితేజస్ డైరెక్టర్ అర్పిత తమ యూనివర్స్ ఎనర్జీ సెంటర్‌లోని హీలింగ్ ఉపకరణాలను చూపుతున్నారు.

**కేవలం మాటలు కావు... వైజ్ఞానిక ఆధారం:**

ఏదో తాత్కాలికంగా నొప్పి తగ్గించడం కాదు,సమస్య ఎక్కడి నుండి మొదలైందో సైంటిఫిక్ కారణాలను విశ్లేషించి మేము హీలింగ్ ఇస్తాము. కీళ్ల నొప్పులకు శాశ్వత ఉపశమనం: శరీరంలో ఎనర్జీ పడిపోవడం వల్ల వచ్చే నొప్పులను వైజ్ఞానిక పద్ధతిలో గుర్తించి, విశ్వ శక్తి ద్వారా నయం చేస్తాము. నెగెటివిటీకి చెక్: మన ఆలోచనలను ప్రభావితం చేసే నెగెటివ్ ఎనర్జీని పూర్తిగా తొలగిస్తాము.

**వితేజస్‌లో మీ కోసం అందుబాటులో ఉన్న ప్రత్యేక సేవలు:**

**ఆత్మవిశ్వాసాన్ని నింపడం:**

మీలో ఉన్న అభద్రతా భావాన్ని,భయాన్ని తొలగించి దృఢమైన ఆత్మవిశ్వాసాన్ని అందిస్తాం.

**ప్రశాంతమైన నిద్ర:**

నిద్రలేమితో బాధపడేవారికి ఎనర్జీ బ్యాలెన్సింగ్ ద్వారా మంచి సుఖనిద్ర లభించేలా చేస్తాం.

**మానసిక ప్రశాంతత:**

విద్యార్థులు,పెద్దల మనస్సును ఒత్తిడి నుండి విముక్తి చేస్తాం.

**శ్వాసక్రియ థెరపీ:**

సరైన శ్వాస పద్ధతుల ద్వారా శరీరానికి, మెదడుకు సరికొత్త ప్రాణవాయువును, శక్తిని అందిస్తాం.

**టెలిపతిక్ హీలింగ్:**

ఎలాంటి శారీరక స్పర్శ లేకుండా, టెలిపతి ద్వారా విశ్వ శక్తిని ప్రసారం చేస్తూ మీలో పాజిటివ్ ఎనర్జీని పతాక స్థాయికి తీసుకెళ్తాం.

**చివరగా నా మాట:**

ఆరోగ్యం అంటే కేవలం మందులు వేసుకోవడం కాదు.. మనస్సు, శరీరం రెండూ ప్రశాంతంగా ఉండడం. మీ జీవితంలోకి మళ్లీ సంతోషాన్ని, శక్తిని ఆహ్వానించడానికి మా వితేజస్ వైపు ఒక్క అడుగు వేయండి.

**- వితేజస్ (యూనివర్స్ ఎనర్జీ సెంటర్), డైరెక్టర్ అర్పిత**

# ఎన్నికైన సర్పంచ్‌ను విస్మరించడం ప్రజాస్వామ్యానికి అవమానం

**● శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థాన ఈవో వ్యవహారశైలిపై తీవ్ర ఆగ్రహం ● గిరికి నిరంజన్ గౌడ్ దండు మల్కాపురం సర్పంచ్. బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చౌటుప్పల్**



**తొలి అక్షరం/చౌటుప్పల్ ఆగస్టు 2:** దండు మల్కాపురం గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ ఆందోల్ మైసమ్మ తల్లి దేవస్థానం బోనాల జాతర సందర్భంగా గ్రామ ప్రజల ఓట్లతో ఎన్నికైన గ్రామ మొదటి పౌరుడు, సర్పంచ్‌ను పూర్తిగా విస్మరించి ఇతరులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించడం తీవ్ర అభ్యంతరకరమని పలువురు గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ అధికారిగా పనిచేస్తున్న దేవస్థాన ఈవో ప్రజాస్వామ్య సంప్రదాయాలు, అధికారిక ప్రోటోకాల్‌ను పాటించకుండా ఎన్నికైన ప్రజాప్రతినిధిని పక్కన పెట్టి వ్యవహరించడం ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే చర్యగా వారు పేర్కొన్నారు. ఈవో వ్యక్తిగత అభిరుచులు లేదా రాజకీయ ప్రభావాలకు లోనుకాకుండా, రాజ్యాంగబద్ధమైన విధులు, అధికారిక మర్యాదలకు అనుగుణంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉందన్నారు.గ్రామ ప్రజల తీర్పుతో ఎన్నికైన సర్పంచ్‌కు కనీస గౌరవం ఇవ్వకుండా, ఎలాంటి అధికారిక హోదా లేని వ్యక్తులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించడం ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధమని విమర్శించారు. అధికార యంత్రాంగం రాజకీయాలకు అతీతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ వ్యవహారంపై సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే విచారణ జరిపి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో అన్ని ప్రభుత్వ, దేవస్థాన కార్యక్రమాల్లో అధికారిక ప్రోటోకాల్, ప్రజాస్వామ్య మర్యాదలను తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# డాక్టర్ ఇందిరకు ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ డైమండ్ రికార్డ్ ప్రదానం

**- ఘనంగా సినీ గాన విభావరి**
**- ఆలూరి కల్చరల్,ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు2:** సినీ గాయని, ప్రముఖ సంఘ సేవకురాలు డాక్టర్ ఇందిరకు ప్రతిష్టాత్మక 'ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ డైమండ్ రికార్డ్' అవార్డు వరించింది.ఆలూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్, ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని అలైడ్ ఆర్టిస్ట్స్ ఆడిటోరియంలో ఈ పురస్కార ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఫౌండర్, సంస్థ అధ్యక్షులు డాక్టర్ ఆలూరి విల్సన్ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ నేపథ్య గాయని ఎస్.జానకి, దర్శకులు బాలు మహేంద్ర, భాగ్యరాజ్ ల స్మృత్యర్థం సినీ గాన విభావరిని ఏర్పాటు చేశారు.సామాజిక,గాన కళా సాంస్కృతిక రంగాల్లో డాక్టర్ ఇందిర అందిస్తున్న విశేష సేవలను గుర్తించి ఈ అంతర్జాతీయ రికార్డును అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉద్యమ గీత రచయిత, గాయకుడు, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సలహాదారుల కమిటీ సభ్యులు దరువు అంజన్న, 'మా' ఈసీ సభ్యులు, సినీ నటులు చింతకుంట మాణిక్ రావు, సిటీ సివిల్ కోర్ట్ సీనియర్ సూపరింటెండెంట్ పి.వి.పి. అంజనీ కుమారి, విజయచిత్ర ఈ-పేపర్ ఎడిటర్, నిర్మాత, దర్శకులు విజయకుమార్ విచ్చేసి డాక్టర్ ఇందిరకు రికార్డు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.







**బాధ్యత మరింత పెరిగింది: డాక్టర్ ఇందిర**

పురస్కారం అందుకున్న అనంతరం రికార్డు హోల్డర్ డాక్టర్ ఇందిర మాట్లాడుతూ...ఈ గుర్తింపు తనకెంతో ఆనందాన్ని ఇచ్చిందని, సమాజం పట్ల తన బాధ్యతను మరింత పెంచిందని పేర్కొన్నారు.మున్ముందు ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ భవిష్యత్తులో మరెన్నో అవార్డులు, రికార్డులు సాధిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం ఆమె నిర్వహించిన సినీ గాన విభావరి ఆహూతులను, సంగీతాభిమానులను విశేషంగా అలరించింది.

# మునుగోడు సమస్యలపై ఇక ఉద్యమమే మా అజెండా

**● ప్రభుత్వం స్పందించకపోతే చౌటుప్పల్ 100 పడకల ఆసుపత్రి నుంచే ఉద్యమానికి శ్రీకారం ● ఇఎల్వీ భాస్కర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు**



**తొలి అక్షరం/చౌటుప్పల్ ఆగస్టు 2:** మొన్నటి వరకు విద్య, వైద్యం, ఉద్యోగ అవకాశాలు, సామాజిక సేవా కార్యక్రమాలకే పరిమితమైన ఇఎల్వీ భాస్కర్ ఫౌండేషన్, ఇకపై మునుగోడు నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఉద్యమాలు చేపట్టనున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇఎల్వీ భాస్కర్ ప్రకటించారు.మునుగోడు నియోజకవర్గంలో ప్రజలు ఎన్నో సమస్యలతో ఇబ్బందులు పడుతున్నప్పటికీ, వాటి పరిష్కారంలో ఆశించిన స్థాయిలో చర్యలు కనిపించడం లేదని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేయడంతో పాటు అవసరమైతే ఆందోళన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని తెలిపారు.ఈ ఉద్యమాలను నిర్ణయించిన గడువులోగా ప్రారంభించకపోతే, మునుగోడు నియోజకవర్గ ప్రజలకు అత్యంత అవసరమైన చౌటుప్పల్ 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి సమస్యపై అక్కడి నుంచే తొలి ప్రజా ఉద్యమాన్ని ప్రారంభిస్తామని ఇఎల్వీ భాస్కర్ హెచ్చరించారు.ప్రజా సమస్యల పరిష్కారమే ఫౌండేషన్ లక్ష్యమని, రాజకీయాలకు అతీతంగా ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. మునుగోడు నియోజకవర్గ ప్రజలు, యువత, సామాజిక సంఘాలు ఈ ప్రజా ఉద్యమాలకు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఓరుగల్లులో స్వరాభిషేకం...

**- కళా సేవ రత్న అవార్డుతో ఈగ మల్లేశంకు సన్మానం**







**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** ఓరుగల్లులో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన స్వరాభిషేకం కార్యక్రమంలో ప్రముఖ కళాకారుడు ఈగ మల్లేశం ను కళాసేవ రత్న అవార్డుతో సన్మానించారు.ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న కళాకారులను ఈ కార్యక్రమంలో ఆహ్వానించి గాన కచేరి నిర్వహించారు.స్థానిక అంబేద్కర్ భవన్లో ఏర్పాటుచేసిన స్వరాభిషేకం కార్యక్రమంలో సినిమా పాటలు పాడి కళాకారులు ప్రేక్షకులు మంత్రముగ్ధుల్ని చేశారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకుల ఆధ్వర్యంలో కళా సేవ రత్న అవార్డు గ్రహీత ఈగ మల్లేశం దంపతులను గజమాల తో సన్మానించి వారి సేవలు కొనియాడారు.అనంతరం ఈగ మల్లేశం మాట్లాడుతూ...ఈ స్వరాభిషేక కార్యక్రమం మొదటగా మద్రాస్ లో దివంగత బాలసుబ్రహ్మణ్యం నిర్వహించినప్పుడు తనను ఎంపిక చేయడం జరిగిందని,కానీ తాను అంత దూరం వెళ్లి అవార్డు తీసుకునే పరిస్థితిలో లేకపోవడం వల్ల ఓరుగల్లు కళాకారులు ఆ అవార్డును ఎలాగైనా వరంగల్లో నిర్వహించి మా కళాకారుని సన్మానించుకుంటామన్నారని,వారి కోరిక మేరకు ఇవాళ నాకు ఈ సన్మానం చేయడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు.తన కుటుంబ కళాకారులకు చెందింది అని,కలల కోసం అహర్నిశలు కృషి చేస్తానని,మొదటిసారిగా తెలంగాణ ఉద్యమంలో స్వరాష్ట్ర సాధన కోసం కళాకారులను ఏకం చేసి,కేడీసీ గ్రౌండ్లో కళాకారుల ధూంధాం నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ నాయకులు గట్టు మహేష్ బాబు మాట్లాడుతూ...ఓరుగల్లు కలలకు నిలయమని,ప్రముఖ సారంగపాణి,శంకర్ లను ఈ సందర్భంగా గుర్తు చేశారు.స్వరాభిషేక కార్యక్రమంలో దివంగత బాలసుబ్రమణ్యం ను వరంగల్ ఎన్ఐటిలో సన్మానించిన సంఘటనను ఈ సందర్భంగా గుర్తు చేశారు.తను అనునిత్యం కళాకారుల శ్రేయస్సు కోసమే కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత,ఏసీబీ జితేందర్ రెడ్డి,అడుప రవీందర్ తదితరులు జ్యోతి ప్రజలు చేసి కార్యక్రమాన్ని కొనసాగించారు.ఈ స్వరాభిషేకం కార్యక్రమంలో సుమారు 200 పాటలను పాడి కళాకారులు ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో జనగాం రాము,పులి గణేష్,చంద్రశేఖర్,హంసలేక మధుసూదన్,జిబి కల్చర్ ఆర్ట్స్ జడల శివ,తదితరులు పాల్గొన్నారు.

# యువ అధికారులకు ముత్తయ్య ఆదర్శప్రాయుడు




**● ఉప్పల్ ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓ,సీఐ జి.నాగరాజు ● 37 ఏళ్ల విశిష్ట సేవల అనంతరం ఎస్సై పూసపల్లి ముత్తయ్య పదవీ విరమణ ● ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా సన్మాన కార్యక్రమం ● హాజరైన ఉన్నతాధికారులు, గురువులు, ఆత్మీయులు**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),ఆగస్టు2:** పోలీస్ శాఖలో 37 సంవత్సరాలకు పైగా నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణతో విశిష్ట సేవలందించిన ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పూసపల్లి ముత్తయ్య గౌరవప్రదంగా పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన సహచరులు (బ్యాచ్‌మేట్స్), బంధువులు, ఆత్మీయ మిత్రులతో పాటు ప్రత్యేకంగా ఆయనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు విచ్చేశారు. **మార్గదర్శకంగా ముత్తయ్య సేవాస్ఫూర్తి:** సన్మాన కార్యక్రమంలో ఉప్పల్ ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓ, ఇన్‌స్పెక్టర్ జి.నాగరాజు మాట్లాడుతూ... ముత్తయ్య తన ఉద్యోగ జీవితమంతా కర్తవ్యనిష్ఠ, నిజాయితీ, వినయం, అంకితభావంతో సేవలందించి సహచరులకు, యువ పోలీసు అధికారులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. పదవీ విరమణ అనేది ఉద్యోగానికి మాత్రమేనని, ఆయన సేవాస్ఫూర్తి ఎల్లప్పుడూ అందరికీ మార్గదర్శకంగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ముత్తయ్య పదవీ విరమణ అనంతర జీవితం కుటుంబ సభ్యుల ప్రేమాభిమానాలతో, సంపూర్ణ ఆయురారోగ్యాలు, ప్రశాంతతతో సాగాలని ఆకాంక్షించారు.ఉప్పల్ ట్రాఫిక్ సీఐ జి. నాగరాజు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ గోవర్ధన్, స్టేషన్ అధికారులు, సిబ్బంది,ఇతర ఆహ్వానితులు హాజరై ముత్తయ్య ని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నీలా రవీందర్

**సేవా ప్రస్థానానికి గుర్తింపు.. రాష్ట్ర కార్యదర్శిగా నీలా రవీందర్‌కి బాధ్యతలు**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 02:** షాద్ నగర్ పట్టణానికి చెందిన యువ నాయకుడు నీలా రవీందర్ తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు కల్వకుర్తి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఈ నియామకం జరగగా, రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు కల్వకుర్తి లక్ష్మీనారాయణతో పాటు జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు గందే సురేష్‌కు నీలా రవీందర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమాజ అభివృద్ధి, యువత సాధికారత కోసం మరింత కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.నీలా రవీందర్ గత పదేళ్లకు పైగా సామాజిక, సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. 2010లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం కార్యవర్గ సభ్యుడిగా సేవలు ప్రారంభించిన ఆయన, అనంతరం షాద్నగర్ వాసవి క్లబ్‌లోనూ, 2024లో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం కోశాధికారిగా బాధ్యతలు నిర్వహించారు. సంఘ సేవలో ఆయన చూపిన చొరవను గుర్తించిన రాష్ట్ర నాయకత్వం రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలను అప్పగించింది. ఈ సందర్భంగా రాజకీయ, సామాజిక, వ్యాపార, ఆర్యవైశ్య సంఘాల నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు నీలా రవీందర్‌కు అభినందనలు తెలియజేస్తూ, రాష్ట్ర స్థాయిలో సమాజానికి మరింత సేవలందించాలని ఆకాంక్షించారు.

# జంగా రాఘవరెడ్డి దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు





**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ నాయకులు వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్ జంగా రాఘవరెడ్డి దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా సుజాతమ్మ-రాఘవ రెడ్డి దంపతుల వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకొని పవిత్ర దేవాలయాన్ని దర్శించుకున్న అనంతరం హైదరాబాద్ లోని మైహోం అంకుర్ నివాసం వద్ద వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ కలిసి కేక్ కట్ చేపించి స్వీట్ తినిపించి పూలమాలతో పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు జంగా అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేయోభిలాషులు కాంగ్రెస్ కార్యకర్తలు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆర్టీసీ డ్రైవర్ల పై గుర్తుతెలియని వ్యక్తులు దాడి...!

**షాద్ నగర్ పోలీస్ స్టేషన్‌లో దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు**

**దారి ఇవ్వకపోతే కొడతారా..**

**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 02:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ బైపాస్‌లో ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు డ్రైవర్ల (ఆనంద్,కృష్ణ) పై గుర్తుతెలియని వ్యక్తులు దాడికి పాల్పడిన ఘటన చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి కడపకు వెళ్తున్న (TS 09 Z 7954) నంబర్ గల సూపర్ లగ్జరీ బస్సు డ్రైవర్లపై (TS 15 ES 4776) నంబర్ గల మారుతి సుజుకి బలెనో కారులో వచ్చిన గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసినట్లు బాధితులు షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై షాద్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సీతారాం మాట్లాడుతూ,, బస్సును ఓవర్‌టేక్ చేసే క్రమంలో కారులోని వ్యక్తులు పలుమార్లు హారన్ కొట్టినా బస్సు డ్రైవర్ దారి ఇవ్వలేదనే ఆగ్రహంతో కారును బస్సుకు





అడ్డంగా నిలిపి డ్రైవర్లపై దాడికి పాల్పడ్డారని తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. **సూపర్ లగ్జరీ డ్రైవర్ ఆనంద్ వివరణ** సూపర్ లగ్జరీ బస్సు డ్రైవర్ ఆనంద్ మాట్లాడుతూ,, తాను బస్సు నడుపుతున్న సమయంలో ఎదురుగా భారీ వాహనాలు వస్తుండటంతో వెంటనే దారి ఇవ్వడం సాధ్యం కాలేదని తెలిపారు. ఇదే సమయంలో బస్సు వెనుక నుంచి వచ్చిన ఓ కారు డ్రైవర్ పలుమార్లు హారన్ మోగించినప్పటికీ, రహదారి పరిస్థితులు మరియు భారీ వాహనాల రాకపోకల కారణంగా దారి ఇవ్వలేకపోయానన్నారు. దీంతో ఆగ్రహానికి గురైన కారు వ్యక్తి బస్సును అడ్డగించి, తనతో పాటు మరో వ్యక్తి కలిసి తమపై దాడికి పాల్పడ్డారని డ్రైవర్ ఆనంద్ తెలిపారు. దాడికి గురైన ఇద్దరు డ్రైవర్లు చికిత్స నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

# వాగ్దేవిలో "నషా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్" కార్యక్రమం

**వర్చువల్ విధానంలో యువతను ఉద్దేశించి ప్రసంగించిన నరేంద్ర మోదీ**

**ఎంవై భారత్ వరంగల్ జిల్లా యువజన అధికారి భూక్య సంజీవ్**





**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఎంవై భారత్ వరంగల్ సంస్థ హనుమకొండలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో "నషా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ...యువతకు మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించడం అత్యంత అవసరమని తెలిపారు. విద్యార్థులు,యువత మత్తు పదార్థాలు,డ్రగ్స్,ఇతర హానికర పదార్థాల వినియోగానికి దూరంగా ఉండి,ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఎంవై భారత్ వరంగల్ జిల్లా యువజన అధికారి భూక్య సంజీవ్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలను వివరించారు.అలాగే ఎంవై భారత్ శాఖ దేశ యువత కోసం నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలు,యువజనాభివృద్ధి చర్యలు ఎంవై భారత్ పోర్టల్ ద్వారా లభించే అవకాశాల గురించి సమగ్రంగా తెలియజేశారు. ఈ సందర్భంగా గౌరవనీయ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో పాల్గొని యువతను ఉద్దేశించి ప్రసంగించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి,శారీరక,మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ,ఆరోగ్యవంతమైన, బాధ్యతాయుతమైన జీవితాన్ని గడపాలని ఆయన యువతకు సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యువత పాల్గొని మాదకద్రవ్యాల రహిత భారత నిర్మాణానికి సంకల్పం వ్యక్తం చేశారు.

# షాద్‌నగర్‌లో వైభవంగా బోనాల వేడుకలు.. అమ్మవారిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్

**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 02:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను షాద్‌నగర్ పట్టణంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని 7వ, 12వ, 26వ వార్డుల్లో ఏర్పాటు చేసిన శ్రీ పోచమ్మ అమ్మవారి బోనాల వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు చైర్మన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అగ్గనూర్ బసవేశ్వర్ మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని, రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో



జీవించాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం పంటలతో కళకళలాడాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు నల్లమోని



శ్రీధర్ ముదిరాజ్, కౌన్సిలర్ పెంటయ్య మురళీమోహన్ (అప్పి), దిలీప్ కుమార్, కొప్పునూరి ప్రవీణ్, బచ్చలి నరేష్, చందూలాల్, ముబారక్ అలీ ఖాన్, గంగమోని సత్తయ్య, జయప్రకాష్, నాగమణి, మంజుల, సాయి వంశీ, బొట్టురాజు, సాయి కిరణ్ పాల్గొన్నారు.

# నర్సప్పగూడలో వైభవంగా మహంకాళమ్మ బోనాల మహోత్సవం

- **మహంకాళమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి:సర్పంచ్ రాజేశ్వరి శ్రీనివాస్**



**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 02:** నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో ఆదివారం శ్రీ మహంకాళమ్మ బోనాల మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొడిచెర్ల రాజేశ్వరి శ్రీనివాస్ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, గ్రామంలో సుఖశాంతులు, సుభిక్షం నెలకొనాలని ఆకాంక్షించారు. ఉత్సవాల్లో ఉపసర్పంచ్ సిద్ధయ్య, వార్డు సభ్యులు, మెండె కృష్ణ యాదవ్, ఎత్తిన బీరప్ప, జంగిలి శేఖర్, కే. సత్యమయ్య, నీరటి మహేందర్, నీరటి రాఘవేందర్‌తో పాటు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కొత్తూర్‌లో హైమాస్ట్ లైట్ల వెలుగులు.. ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**ప్రధాన కూడళ్లలో వెలుగుల విరాజిల్లింపు.. కొత్తూర్‌లో హైమాస్ట్ లైట్ల ప్రారంభం**

**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 02:** కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నూతన హైమాస్ట్ లైట్లను షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదివారం రాత్రి ప్రారంభించారు. తిమ్మాపూర్, తిమ్మాపూర్ స్టేషన్, అక్కివానిగూడ, కుమ్మరిగూడ, కొత్తూర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన లైట్లను స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడం వల్ల రాత్రి వేళల్లో ప్రజలు, వాహనదారులకు మెరుగైన వెలుతురుతో పాటు భద్రత కూడా పెరుగుతుందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మున్సిపాలిటీలో అన్ని వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో









మున్సిపల్ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, కాలనీవాసులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

